క్లుప్తంగా

రక్తదానం చేయాలి

కడప ఎడ్యుకేషన్‌: రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకుని మానవత్వం చాటుకోవాలని ఖాన్ కా రిష్లా చైర్మన్ తరిఖ్ అలీ అన్నారు. శుక్రవారం కడపలోని మౌలానా అజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్(మను)లో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో భాగంగా రక్తదానంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. మత గురువు అబ్దుల్ రెహ్మన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ ముహమ్మద్ సికిందర్ హుస్సేన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తి అభివృద్ధికి స్వామినాథన్ కృషి

కడప కల్చరల్‌: భారతదేశంలో ఆహార ఉత్పత్తి, స్వయం పోషకత్వం సాధించడానికి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కృషి ప్రధాన కారణమని జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం సంస్థ కార్యాలయంలో వారు ఆయన చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ భారతదేశం ఆహార ఉత్పత్తిలో స్వామినాథన్ వైజ్ఞానిక కృషి కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, నరసింహ, మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

వైవీయూలో స్వచ్ఛభారత్

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-9 ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వెస్ట్ క్యాంపస్‌ను శుభ్రం చేశారు. విద్యార్థులు సౌకర్యార్థం భోజనం చేసేందుకు వీలుగా అరుగులను నిర్మించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డా. బి. రెడ్డయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు స్పందన



ఎంపికైన విద్యార్థినులతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

వైవీయూ : కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాకు స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగాలకు నిర్వహించిన ఎంపికలకు 329 మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో ప్రతిభ కనబరిచిన 80 మందిని ఎంపికచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి హరిప్రసాద్, సుజాత, వరప్రసాద్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

1న పుస్తకావిష్కరణ

కడప ఎడ్యుకేషన్‌/ కడప కల్చరల్‌: నందలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ పెద్దిరెడ్డి సిలేవటి రచించిన సం.వెం. రమేష్ రచనలు- పరిశీలన పుస్తకావిష్కరణ సభ అక్టోబర్ 1న సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించనున్నారు. వైఎస్సార్ కడప జిల్లా రచయితల సంఘం, సూర్య చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, పుస్తకావిష్కర్తగా ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్‌బాషా, విశిష్ట అతిథిగా వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్, గౌరవ అతిథిగా నగర మేయర్ సురేష్ బాబు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని సూర్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎం. ప్రభాకర్‌నాయక్ తెలిపారు.

జీపీఎస్‌గా మార్చడం తగదు

కడప ఎడ్యుకేషన్‌: ఓపీఎస్ అమలు చేయకుండా సీపీఎస్‌ను జీపీఎస్‌గా మార్పు చేయటం దుర్మార్గమని సరికాదని ఎస్టీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి అన్నారు. శుక్రవారం కడపలోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారిన ప్రపంచ ప్రభుత్వమని ఒక వైపు చెబుతూ మరోవైపు ఉద్యోగుల ఉనికికే ప్రమాదం తెచ్చే చర్యలు చేపట్టడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెద్దలు జీపీఎస్‌పై పునరాలోచించి ఉద్యోగుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మట్కా బీటర్ అరెస్ట్

కడప అర్బన్‌: కడప నగరంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పాతబస్టాండ్ సమీపంలో మట్కా రాస్తున్న పఠాన్ అంజాద్‌ను ఎస్‌ఐ రంగస్వామి, తమ సిబ్బందితో కలిసి శుక్రవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 8 వేలు నగదును, మట్కా స్లిప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

అన్నదానం

కమలాపురం : అన్ను దానం.. గొప్ప కార్యం.. అని స్థానిక దర్గా పీఠాధిపతి సోదరులు దస్తగిరిస్వామి తెలిపారు. కుమ్మర వీధిలో వెలసిన మదీనా ఏ షహీరియా తాళిముల్ ఖురాన్ వద్ద నౌజవాన్ కమిటీ సభ్యులు 16వ వార్డు కౌన్సిలర్ భాకాహుసేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిలాదున్నబీ వేడుకల్లో ఆయన పాల్గొని అన్నదానం ప్రారంభించారు.

ముగిసిన పవిత్రోత్సవం



కడప కల్చరల్‌ : తిరుమల తొలిగడప దేవునికడపలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం నుంచి జరుగుతున్న పవిత్రోత్సవాలు శనివారం పరిసమాప్తమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు ద్వార తోరణ పూజ, పాలికా ఆరాధన, మహాకుంభారాధన, పవిత్రగా హోమం, మూర్తి హోమం, పరివార హోమం, మహా పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, మహాకుంభ ఉద్వాసన, కుంభ ఆలయ ప్రదక్షిణ, పూర్ణాహుతి, మూలవర్లకు రక్షాదాన, మహాకుంభ జలం, దేవాలయ ప్రోక్షణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించారు. ఆలయ అర్చక బృందం కృష్ణమోహన్, త్రివిక్రమ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఇన్స్‌పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ప్రవక్త జీవితం ఆదర్శం



కడప కల్చరల్‌ : మహా ప్రవక్త మహమ్మద్ (స.అ.వ) జీవితం మానవాళికి అనుసరణీయమని కర్నాటకకు చెందిన మతగురువు మౌలానా మౌల్వి సయ్యద్ షహజాత్ అలీ హుసేనీ సాహిబ్ అన్నారు. శుక్రవారం కడప రహమతుల్లా వీధిలో మిలాదున్నబీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మీలాదున్ నబీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. మహా ప్రవక్త మహమ్మద్ జీవితం సంపూర్ణ ఆదర్శాలతో నిండి ఉందని, ఆయనే మానవాళి ఉన్నతంగా జీవించేందుకు దిక్సూచిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ముస్లిం ప్రముఖులు మౌలానా మౌల్వి మహమ్మద్ షాకీర్ హుసేన్ అష్రఫీ మహా ప్రవక్త గుణగణాలను కొనియాడారు. కార్యక్రమంలో మిలాదున్ నబీ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి హాజీ మహమ్మద్ అహ్మదుల్లా, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారి, సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

– ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్‌బాషా

కడప కార్పొరేషన్‌: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్‌బాషా అన్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 46వ డివిజన్‌లోని శాస్త్రి నగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్. లక్ష్మీదేవి అనే మహిళ మాట్లాడుతూ తమ కుటుంబానికి వైఎస్సార్ పింఛన్ కానుక, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి నగదు ద్వారా రూ.9.88లక్షల మేలు జరిగిందని సంతోషం వ్యక్తం చేసింది. షేక్ మహబూబ్ ఖాన్ అనే మహిళ మాట్లాడుతూ తనకు వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నావడ్డీ, జగనన్న అమ్మ ఒడి, ఇంటి స్థలం ద్వారా రూ.9.54లక్షల లబ్ధి కలిగిందని ఆనందం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, 46వ డివిజన్ కార్పొరేటర్ ఎంపీ శ్రీదేవి, నాయకులు బంగారు నాగయ్య, రామ్మోహన్‌రెడ్డి, తోటకృష్ణ, సుబ్బారెడ్డి, నాగముల్లారెడ్డి, అర్జున్, మియ్యా, రహీం, టీపీ వెంకట సుబ్బమ్మ, రత్నకుమారి, నారాయణమ్మ, రాములక్ష్మమ్మ, ఉమామహేశ్వరి, విజయకుమారి పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

సీఎంకు రుణపడి ఉంటాం

కడప కార్పొరేషన్‌: రాష్ట్రంలోని బేడ, బుడగజంగాలను ఎస్సీ జాబితాలో కలిపేలా అసెంబ్లీలో తీర్మానం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు శ్రీరాములు అన్నారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టేందుకు సహకరించిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాను వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బుడగ జంగం నాయకులు అల్లూరి, నాగరాజు, మదార్, గోవిందు, మహేష్ పాల్గొన్నారు.

భవ్యశ్రీ హంతకులను శిక్షించాలి

కడప ఎడ్యుకేషన్‌: ఇంటర్మీడియట్ చదువుతున్న భవ్యశ్రీ అనే విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని రెవల్యూషనరీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ అన్నారు. భవ్యశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శుక్రవారం కడప నగరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెనుమూరు మండలానికి చెందిన భవ్యశ్రీని అదే మండలానికి చెందినవారు హత్య చేశారని, వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

పౌర్ణమి పూజలు

కడప కల్చరల్‌ : కడప శ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి పూజలను నిర్వహించారు. తెల్లవారుజామున పుణ్యనది జలాలతో నింపిన తొమ్మిది కలశాలను ఆలయ నిర్వాహకులు దుర్గాప్రసాద్, వ్యవస్థాపకులు సుధా మల్లికార్జునరావు ఆలయం చుట్టూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. మంగళ వాయిద్యాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో తొమ్మిది మంది దంపతులు ఇతర భక్తులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి మూలమూర్తికి కలశాలలోని పవిత్ర జలంతో ప్రత్యేకంగా నవకలశ స్నపనం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. రాత్రి పల్లకీ సేవ నిర్వహించారు.

స్పాట్ అడ్మిషన్లు

కమలాపురం : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాల్లో ఖాళీసీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుల నియామకం

కడప కార్పొరేషన్‌ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లాలోని మండలాలకు పార్టీ అధ్యక్షులను నియమిస్తున్నట్లు కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

అధ్యక్షుడిపేరు	మండలం
షేక్ సుబాన్‌బాషా	కడప(క్లస్టర్-1)
వి. లక్ష్మయ్య	కడప (క్లస్టర్-2)
తోటకృష్ణానందనాయలు	కడప (క్లస్టర్-3)
మసీమ బాబు	కడప (క్లస్టర్-4),
డి. మురళీ మోహనరెడ్డి	ఖాజీపేట
చాపాడ్ రాజశేఖర్‌రెడ్డి	చాపాడు
జి.నరసింహారెడ్డి	మైదుకూరు రూరల్
సి. మహబూబ్ బాషా	దువ్వూరు
కేవీ లింగన్న	మైదుకూరు మున్సిపాలిటీ
మేకల లక్ష్మీకుమార్	బి. మఠం
కె.సుబ్రమణ్యం బాబు	ప్రొద్దుటూరు (క్లస్టర్-1, 2)
మార్తల రామ్‌రెడ్డి	ప్రొద్దుటూరు
రాజు రామ్‌రెడ్డి	రాజుపాలెం
ఎం. చంద్రారెడ్డి	పెండ్లిమర్రి
జీవన్ బ్రహ్మానందరెడ్డి	చెన్నూరు
ఏ. రఘునాథరెడ్డి	వీఎన్ పల్లి
ఎస్. రామకృష్ణారెడ్డి	కమలాపురం
బి. నిత్యానందరెడ్డి	కమలాపురం క్లస్టర్-1
సీఎస్ గంగాధర్‌రెడ్డి	కమలాపురం నగర పంచాయతీ
జి. ప్రభాకర్‌రెడ్డి	సీకే దిన్నె
ఎ.వీరారెడ్డి	వల్లూరు
నగిలి సుదర్శన్	కలసపాడు
ఎస్. విశ్వనాథరెడ్డి	కాశినాయన
సీఎం బాషా	పోరుమామిళ్ల
ఎస్. రామకృష్ణారెడ్డి	బి. కోడూరు
పి. మల్లికార్జునరెడ్డి	బద్వేల్
సుందర్ రామారెడ్డి	బద్వేల్ మున్సిపాలిటీ
మల్లికార్జునరెడ్డి	గోపవరం
ఎం. ప్రభాకర్‌రెడ్డి	అట్లూరు
కేవీ మహేశ్వర్‌రెడ్డి	మైలవరం
శ్రీనివాసరెడ్డి	ఎర్రగుంట్ల
మూలే హర్షవర్ధనరెడ్డి	ఎర్రగుంట్ల నగర పంచాయతీ
వి. విజయభాస్కర్‌రెడ్డి	జమ్మలమడుగు
పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి	జమ్మలమడుగు మున్సిపాలిటీ
ఎస్. శ్రీధర్‌రెడ్డి	ముద్దనూరు
జగదీశ్వర్‌రెడ్డి	కొండాపురం
సి. కృష్ణారెడ్డి	పెద్దముడియం
డి. గంగాధర్‌రెడ్డి	పులివెందుల క్లస్టర్-1
హబీబ్‌ఖాన్	పులివెందుల క్లస్టర్-2
ఏ. భాస్కర్‌రెడ్డి	పులివెందుల రూరల్
బి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి	చక్రాయపేట
కె. చంద్ర ఓబుల్‌రెడ్డి	వేంపల్లి
ఎస్. సాంబశివారెడ్డి	వేముల
బి. రవీంద్రారెడ్డి	తొండూరు
డి. శ్రీరాంరెడ్డి	సింహాద్రిపురం
పి. వెంకటసుబ్బారెడ్డి	లింగాల

లైసెన్స్‌డ్ ఇంజినీర్ల సమస్యల పరిష్కారానికి కృషి

కడప కార్పొరేషన్‌: రాష్ట్రంలోని లైసెన్స్‌డ్ ఇంజినీర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ ఇంజినీర్స్ ప్రెసిడెంట్ పి. మురళీకృష్ణ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ సీహెచ్ శ్రీనివాస కుమార్, సెక్రటరీ కె. విజయ రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక మయూరా గార్డెన్‌లో ఆ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు.

జిల్లా అధ్యక్షుడిగా కుమార మంగళం

వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ ఇంజినీర్స్ జిల్లా అధ్యక్షుడిగా కుమార మంగళం ఎంపికయ్యారు. శుక్రవారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయనతోపాటు జనరల్ సెక్రటరీగా గంజికుంట గణేష్, కోశాధికారిగా వరదేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ ఖాసీం, సభ్యులుగా నంపత్ కుమార్, వేణుగోపాల్, రామకృష్ణ రాయల్, టిప్పు సుల్తాన్, రామ్మోహన్‌రెడ్డి, హేమంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దేవేంద్రనాథ్ ప్రసాద్, నాగరాజు, జగన్‌మోహన్, శ్రీనివాసరావు, ప్రదీప్, రామకృష్ణ పాల్గొన్నారు.



నూతన జిల్లా కమిటీ సభ్యులతో రాష్ట్ర కమిటీ నాయకులు

మజ్జిద్ దర్శన్‌కు స్పందన

కడప కల్చరల్‌ : మిలాదున్నబీ ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక ప్రకాశ్‌నగర్‌లో నిర్వహించిన మజ్జిద్ దర్శన్‌కు విశేష స్పందన లభించింది. జమాఅతె ఇస్లామీ హింద్ కడపశాఖ వజ్రాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకాశ్‌నగర్‌లోని అన్ని మతాల ప్రజలను తమ మజ్జిద్‌కు నిర్వాహకులు ఆహ్వానించారు. సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా ఇందాదుల్లాహుసేని నిజామీ ముఖ్య అతిథిగా అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మసీదులోని వజూఖానా, ప్రార్థన స్థలం, మత గురువు స్థలం, ప్రార్థించే దిశ తదితర అంశాల గురించి వివరించారు. ఆయా ప్రాంతాలను చూపుతూ వాటి ఉపయోగాలను తెలిపారు. కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు ఖాదర్ వలీ, సంస్థ సేవా కార్యదర్శి జాకీర్ హుసేన్, కార్యదర్శి రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కడప కోటిరెడ్డిసర్కిల్‌: డ్రైవర్లు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కడప ట్రాఫిక్ ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కడప ఆర్టీసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో డ్రైవర్లు, కండక్టర్లకు కౌన్సెలింగ్‌తోపాటు ట్రైనింగ్ ప్రోగామ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ విధులకు వెళ్లే సమయంలో తమ కుటుంబ సభ్యులతోపాటు, ప్రయాణీకుల యోగ క్షేమాలను గుర్తించుకోవాలన్నారు. ఆర్టీసీ సంస్థకు ప్రమాద రహిత సంస్థగా పేరుందని, అందుకు అనుగుణంగా డ్రైవర్లు పనిచేయాలన్నారు. మైదుకూరు డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రైవర్లు సెల్‌ఫోన్ మాట్లాడుతూ బస్సును నడపరాదన్నారు. అనంతరం పీఈడీ ఐ.కృష్ణారెడ్డి, కడప సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ రామయ్యలు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్

– 9 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు స్వాధీనం



పట్టుబడిన స్మగ్లర్లతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

కడప అర్బన్‌/ఖాజీపేట: వైఎస్‌ఆర్ జిల్లా ఖాజీపేట మండలం వద్ద రెండు కార్లలో లోడ్ చేస్తున్న 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్‌ఎస్‌ఐ మురళీధర్ రెడ్డి టీం శుక్రవారం కడప టాస్క్‌ఫోర్స్ సబ్‌కంట్రోల్ రూం నుంచి బయలుదేరి ఖాజీపేట, బద్వేల్ వైపు వెళుతుండగా.. ఖాజీపేట సెక్షన్ పత్తూరు ఫారెస్ట్ బీటు పరిధిలో రెండు కార్లు అనుమానాస్పదంగా కనిపించాయి. అక్కడికి చేరుకోవడంతో కారు దగ్గర వున్న వారు పారిపోయే ప్రయత్నం చేశారు. ఐతే ముగ్గురు వ్యక్తులను పట్టుకోగలిగారు. వారిలో ఒకరు కానిస్టేబుల్ ప్రసాద్‌ను గాయపరిచారు. వీరిలో తమిళనాడు రాష్ట్రం తిరువత్తూరు జిల్లాకు చెందిన సుందరవేల్ కుప్పన్(30), పార్తిబన్ మురుగన్ (30), కృష్ణగిరి జిల్లా దినేష్ మునియప్ప(43)లుగా గుర్తించారు. కారులో లోడ్ చేసిన 5 ఎర్రచందనం దుంగలు, కిందపడి వున్న మరో 4 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కేసు నమోదు చేశారు. ఎస్‌పీ ఎ. మోహన్‌రావు, సిబ్బందిని అభినందించారు. పరారైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

బస్సుల కండీషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

– ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు

కడప కోటిరెడ్డిసర్కిల్‌ : బస్సు సర్వీసులను బయటికి పంపేటప్పుడు వాటి కండీషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ప్రజా రవాణాశాఖ కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం కడప నగర శివార్లలోని జోనల్ వర్క్‌షాప్‌లో పది మంది డిపో మేనేజర్లు, గ్యారేజీ ఇన్‌చార్జిలు, ఐంజన్ మెకానిక్‌లతో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈడీ మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థలో అభివృద్ధి బాటలో పయనించాలంటే బస్సుల నిర్వహణ ప్రధానమైందన్నారు. ప్రతి చిన్న మరమ్మత్తులకు గరి కాకుండా మెకానిక్ నైపుణ్యంతో కండీషన్‌లో ఉండేలా చూడాలన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. ఇంజన్ ఆయిల్ సరైన స్థాయిలో ఉండేలా చూస్తూ ఆయిల్ ఫిల్టర్లను పూర్తిగా శుభ్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ మేనేజర్ అబ్దుల్లా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

కడప కల్చరల్‌ : కడప నగరంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో అక్టోబర్ 1 న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆవ్వారు సుబ్బరాయుడు తెలిపారు. హైదరాబాదు యశోద హాస్పిటల్స్ ప్రతినిధులు ఈ వైద్య శిబిరానికి హాజరు కానున్నట్లు తెలిపారు. ఉచితంగా పరీక్షలు చేయడంతోపాటు వైద్యుల సలహా మేరకు ఉచితంగా జీఆర్‌బీఎస్, బీపీ, ఈసీజీ, 2డీ, ఈకోకార్డి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గురుప్రకాష్, కన్సల్టెంట్ పీడియాట్రిక్స్ డాక్టర్ ఉన్నదాలరమేష్, జిల్లాకు చెందిన వైద్యులు డాక్టర్ ఆవ్వారు అర్జున్, యూరాలజీ, ఆంధ్రాలజీ వైద్యులతోపాటు రెనాల్డ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ నాగప్రశాంత్ పాల్గొంటున్నట్లు తెలిపారు. వివరాలకు 92906 44665, 9154535818 సంప్రదించాలన్నారు.

అనుసంధాన భాష హిందీ

కడప కల్చరల్‌ : దేశ ప్రజల మధ్య హిందీ అనుసంధాన భాష అని, భిన్న ప్రాంతాల మధ్య, భిన్న సంస్కృతుల మధ్య వారధిగా నిలుస్తోందని ఎల్‌ఐసీ మార్కెటింగ్ మేనేజర్ శ్యామసుందరావు అన్నారు. స్థానిక డివిజనల్ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం హిందీ పక్షోత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాబోయే కాలంలో హిందీ భాషకు ఆదరణ మరింత పెరుగుతుందని అన్నారు. పక్షోత్సవాలలో భాగంగా ఉద్యోగులకు నిర్వహించిన ధారణ శక్తి, అనువాదం, హిందీ గీతాలాపన పోటీలలో విజేతలు శ్రీవాణి, షరీఫ్, లీలా లక్ష్మి, సుబ్రహ్మణ్యం, పద్మజాకుమారి, ఎంపీ సుబ్బారాయుడు, రత్నకుమారి, సలీమా నిరిల్ లకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు సభలో పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ రెడ్డి, రమేష్ బాబు, జి.రఘు తదితరులు పాల్గొన్నారు.

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ ఎంపికలు



ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ ఎంపికలకు హాజరైన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

వైవీయూ : ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా న్యూఢిల్లీలో నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనే ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఎంపికలకు సంబంధించి ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపు ఎంపికలు నిర్వహించారు. శుక్రవారం వైవీయూ మేదర ప్లేఫీల్డ్‌లో నిర్వహించిన ఎంపికలను రాష్ట్ర అధికారులు విచ్చేసి పరిశీలించారు. ఈ ఎంపికలు ఎన్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధికారి జె. లక్ష్మీనారాయణ, హైదరాబాద్ ప్రాంతీయ సంచాలకుల యూత్ ఆఫీసర్ ఎం. సంజయ్, సాయిద్, వైవీయూ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వలంటీర్లను ఇంటర్వ్యూ ద్వారా ముగ్గురిని ఎంపిక చేశారు. మరో ముగ్గురిని రిజర్వ్‌లో ఉంచారు. ఎంపికైనవారు నవంబర్‌లో నిర్వహించే వెస్ట్‌జోన్ ప్రీ రిపబ్లిక్ క్యాంపులో పాల్గొంటారని వైవీయూ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డా. వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎంపికలకు జిల్లాలోని పలు కళాశాలల నుంచి 80 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

సీడీసీ డీన్‌కు సత్కారం

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం నూతన సీడీసీ డీన్‌గా నియమితులైన ఆచార్య రఘునాథరెడ్డిని వైవీయూ అనుబంధ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వైవీయూలో సీడీసీ కార్యాలయంలో ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీను, విజయకుమార్‌ల ఆధ్వర్యంలో పలువురు కరస్పాండెంట్‌లు సీడీసీ డీన్‌ను ఘనంగా సత్కరించారు. అంతకుమునుపు పూర్వపు సీడీసీ డీన్ ఆచార్య వై. సుబ్బరాయుడును కలిసి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

భోజన పొకెట్లు పంపిణీ

కడప ఎడ్యుకేషన్‌: మిలాదున్‌నబీ సందర్భంగా శుక్రవారం కడప నగరంలోని హ్యూమన్ సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ 27వ డివిజన్ ఇంచార్జి జిలానీబాష, మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో పేదవారలకు భోజన పొట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

వల్లూరు : వివిధ మండలాలకు చెందిన ముగ్గురికి ఎమ్మెల్యే పి. రవీంద్రనాథరెడ్డి కడప నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 3,77,000 విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్య శాలల్లో చికిత్స పొందడానికి అవకాశం కల్పిస్తూ వ్యాధుల సంఖ్యను గణనీయంగా పెంచారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యంగా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి జీవం పోశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వైఎస్‌ఆర్‌సీపీ నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమాజానికి అవసరమైన పరిశోధనలు చేపట్టాలి

వైవీయూ : సమాజానికి అవసరమైన పరిశోధనలు చేపట్టాలని కడప ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా పేర్కొన్నారు. శుక్రవారం కడప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రీసెర్చ్ మెథడాలజీ విషయంపై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిశోధనల్లో వస్తున్న మార్పులు, అందిపుచ్చుకోవాల్సిన సాంకేతికత, పరిశోధనల ధోరణి తదితర అంశాలపై ఉపన్యసించారు. ముఖ్యవక్తగా విచ్చేసిన ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర అధ్యాపకుడు డా. బి. రామచంద్ర మాట్లాడుతూ విలువైన పరిశోధనల విషయాలను సంగ్రహించడం, రీసెర్చ్ మేనేజ్‌మెంట్‌పై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. కృష్ణవేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన కార్యక్రమం..

ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్, కళాశాల మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సైబర్‌క్రైం, ఈవ్‌టీజింగ్, మహిళల అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, దిశ యాప్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దిశ ఎస్‌ఐలు సరస్వతమ్మ, కె. లక్ష్మీదేవి, ద్వారక, సబ్ ఇన్‌స్పెక్టర్ అశ్విని, కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషాలు మాట్లాడారు. కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ సుబ్బారాయుడు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోఆర్డినేటర్ వై. నాగరత్నమ్మ పాల్గొన్నారు.

వైవీయూను సందర్శించిన ఓఎన్జీసీ శాస్త్రవేత్తలు



వీసీ, రిజిస్ట్రార్‌తో ఓఎన్జీసీ శాస్త్రవేత్తల బృందం

వైవీయూ : ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ సంస్థ(ఓఎన్జీసీ)కు చెందిన శాస్త్రవేత్తల బృందం శుక్రవారం యోగివేమన విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. సహజవాయు నిక్షేపాల అన్వేషణలో భాగంగా విచ్చేసిన వీరు వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై ముఖాముఖి చర్చించారు. భూగర్భశాస్త్రంలో ఉన్న అవకాశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో భూగర్భశాస్త్ర విభాగాధిపతి ఆచార్య రఘుబాబు, ఆచార్య వి. సునీత, ఆచార్య జయరాజు, డా. శ్రీనివాస్‌గౌడ్, సిద్ధిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేసి అభివృద్ధికి పాటుపడాలి

కమలాపురం : అధికారులు, ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసి మండల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే పి రవీంద్రనాథరెడ్డి కోరారు. కమలాపురంలోని ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో ఎంపీపీ గండి భారతి అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు శాఖలపై జరిగిన సమీక్ష అనంతరం ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పాయంలోని పాలనకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి సాధిస్తున్న ఈ నాలుగున్నరేళ్ల పాలనకు వున్న తేడా ప్రజలు, అధికారులందరికీ తెలుసున్నారు. ప్రస్తుతం కులాలు, మతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేసిన సీఎం ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం వుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలందరూ ఉపయోగించుకునేలా అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలను అందించాలని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖరరెడ్డి, వైఎస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఎస్‌వీ పుల్లారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి